

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 24, మే 2025 పేజీలు - 8


# స్వర్ణ గిరిలోని స్వామివారికి పట్టు వస్త్రాల బహూకరణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఏకాదశి సందర్భంగా నవ కలుష పంచామృతాభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ తప్పదు

## జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ తప్పదని జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు. అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని సూచించారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పనిచేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్యపరచాలన్నారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# గ్రామం పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో ఏర్పాట్లు చేసిన్నట్లు పరీక్ష ఈ నెల 25న ఆదివారం నిర్వహించనున్న పరీక్షకు 151 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వ్రాసే వారు పరీక్ష కేంద్రాలకు అర్ధగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# నిజాయితీని చాటుకున్న హోంగార్డ్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థమై హైదరాబాద్ చెందిన భక్తుల యొక్క తులం బంగారం చైన్ బస్టాండ్ ఏరియాలో పోగొట్టుకోవడం జరిగింది. అట్టి గోల్డ్ చైన్ బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు భాస్కర్‌కి దొరకడం జరిగింది. వెంటనే డ్యూటీ ఆఫీసర్‌కి తెలియజేయడం జరిగింది. మైకు ద్వారా తెలియజేసి ఆ బంగారు చైన్ పోగొట్టుకున్న భక్తులకు డ్యూటీ ఆఫీసర్ ఎస్పీఎఫ్ ఎస్సై సీతారామయ్య, ఏఎస్ఐ రాజయ్య, నాగేశ్వరరావు హోంగార్డు భాస్కర్ ఆధ్వర్యంలోలిచైన్ పోగొట్టుకున్న వారి వివరాలు తెలుసుకొని అట్టి భక్తులకు బంగారు చైను అప్పజెప్పడం జరిగినది.

# జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటిరెడ్డి

## - పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి

## - పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



నల్గొండ, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం టిఆర్ఎస్ పాటుపడే వ్యక్తి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అభివృద్ధి ప్రదాత అని అన్నారు. ముఖ్యంగా నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మంత్రిగా ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశాడని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నాడని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

## మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ది దారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ పంపిణీ చేశారు. తీదేడు గ్రామానికి చెందిన తిరుమని అనితకు 116000 వేలు, కాయితి శ్రీనివాస్ రెడ్డికి 35000 వేలు, తిరుమని అంజయ్యకు 36000 వేలు రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, తీదేడు మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఎరుకల వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఏఎస్ పిడి రాధారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని విడి విడిగా సందర్శించారు. ఈ సందర్భంగా రాధా రెడ్డి మాట్లాడుతూ టీచర్ల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నేర్చుకున్నటువంటి అంశాలన్నీ పాఠశాలలో ఆములయ్యే విధంగా చూడాలని, విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే అవిద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు అయినటువంటి ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లు, ఉచిత యూనిఫామ్ముస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో నిర్వహించే బోధనేతర కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను ప్రతి పాఠశాలలో పెంచే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ బోధన అభ్యసన కార్యక్రమాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని, జూన్ నెల ఆరో



తేది నుండి నిర్వహించేటటువంటి బడిబాట కార్యక్రమంలో ప్రతి ఊరిలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి వారి యొక్క తల్లిదండ్రులను కలిసి ఆ పిల్లలు మన పాఠశాలలో చేరే విధంగా బాధ్యత వహించాలని, వారి తల్లిదండ్రులకు మన పాఠశాల పైన నమ్మకం కలిగే విధంగా అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్, రిసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్ రెడ్డి, అంజయ్య, రెహానా కౌసర్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనేక కొత్త అంశాలు నేర్చుకొని వచ్చే విద్యా సంవత్సరంలో అమలు పరచాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరి గుట్టలో కొనసాగుతున్న జిల్లా స్థాయి, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఎంఈఓ శరత్ యామిని వీరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ తీరును పరిశీలించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ వృత్యంతర శిక్షణ అనేది ఉపాధ్యాయుల పనితీరు మెరుగు దలకు ఉపయోగపడుతుందని, అనేక కొత్త అంశాలు నేర్చుకొని వచ్చే విద్యా సంవత్సరంలో అమలు పరచాలని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని పేర్కొన్నారు. శిక్షణ కొనసాగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో ముఖాముఖిగా వారి అభిప్రాయాల్ని తీసుకొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆక్టివ్ టీచర్స్‌ని అభినందించారు. శిక్షణ శిబిర కోర్స్ ఇన్చార్జి, ఎంఈఓ శరత్ యామిని శిక్షణ కొనసాగుతున్న తీరును డీఈవోకి వివరించారు. ఉన్నత పాఠశాల రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న నాగలింగం బాలలక్ష్మి నాగమణిని డీఈవో అభినందించారు. ఇతర రిసోర్స్ పర్సన్స్‌గా బాలసుబ్రహ్మణ్యం, మనోహర్, అరవింద రాయుడు, ప్రాథమిక స్థాయిలతో పర్సన్స్‌గా వెంకటేష్, కొండల్ రెడ్డి, శ్రీకాంత్, రాధాకృష్ణ, పాండురంగం, నరసింహస్వామి లావణ్య లత, సంధ్య, సీఆర్పీలు సంగీత, రమేష్, భిక్షపతి, శివ, భాస్కర్, సంజీవ పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోదరా 31న చలో హైదరాబాద్

## గుట్టలో రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులనీ నినదించి తెలంగాణను సాకారం చేసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాకారం చేశారని చెప్పారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో పాల్గొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనిల్, జిల్లా నాయకులు గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్ కళ్లెం సంపత్ గౌడ్, బోధనకు నరేందర్, మాటూరి ప్రభాకర్, బూడిద శ్రీహరి, గోర్ల నవీన్, జేగిని విజయ్, లింగాల సుధాకర్, గుండు రవి, మేకల రాజు, పుట్ట హనుమత్, గుండు మహేందర్, డంగు నరేందర్, బుక్కాల నరేష్, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధమల్ల రాజు, గుజ్జ నరేష్, మొగిలిపాక కనక రాజు, వడ్లకొండ సిద్ధులు, కర్రె గణేష్, పాల్గొన్నారు.

# వడ్డేపల్లి యాదమ్మకు నివాళులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన వడ్డేపల్లి యాదమ్మ ఇటీవల మరణించగా ఆమె దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజెసి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల వీరేశం, కాటం సత్తయ్య, అంతటి రాజు, అంతటి శ్రీను, దేశబోయిన మల్లేష్, గోలి శంకరయ్య, ముదుపు యాదిరెడ్డి, గోలి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య చికిత్స కోసం ఎల్ఓసి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన రొమ్ముల శిరీష ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య చికిత్స కోసం రూ. 1,50,000/- ఎల్ఓసిని మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసిని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేసినారు. అత్యవసర పరిస్థితులలో ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దంకి సుమన్ తది తరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన పందుల నరసింహ తండ్రి గాలయ్య గురువారం జరిగిన ప్రమాదంలో అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయంను పంపించారు. శుక్రవారం మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, అట్టి డబ్బులను మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతిని కుటుంబానికి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతినీ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఈద శరత్ బాబు, ఎడవెల్లి సురేష్, అయితగోని విజయ్, గజ్జల బాలరాజు, మందుల లక్ష్మయ్య, జనగాం నరసింహ, గుర్రాల సురేష్, సునీల్ గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన శుక్రవారం గుర్రంపోడు మండలం మక్కపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మక్కపల్లి గ్రామానికి చెందిన నేతల రాజు అనే రైతు తన బీడు భూమిలో ఎద్దును మేపుతుండగా ఆకస్మాత్తుగా 11 కె.వి విద్యుత్ లైన్‌కి సంబంధించిన వైరు తెగి ఎద్దు పై పడింది. దాంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో తన ఎద్దు మృతి చెందడంతో రైతు వ్యవసాయం ఏ విధంగా సాగించాలని ఆవేదన చెందుతున్నాడు. రైతు రాజుకి ప్రభుత్వం సహాయమందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చివ్వేంల తహశీల్దార్‌గా ప్రకాష్ రావు బాధ్యతల స్వీకరణ



చివ్వేంల, మేజర్‌న్యూస్ : చివ్వేంల మండల నూతన తహశీల్దార్‌గా ప్రకాష్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహశీల్దార్ కృష్ణయ్య బదిలీపై సూర్యాపేటకు వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహశీల్దార్ ప్రకాష్ రావు మాట్లాడుతూ భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చే వారు నేరుగా తనను కలవవచ్చని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. కాగా ఎస్సై, డిప్యూటి తహశీల్దార్‌తో పాటు ఆర్ఐలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం అన్నప్రసాద వితరణ భవనంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులకు స్వామి వారి లడ్డుతో పాటు అరటిపండు అందజేశారు అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిబ్బంది, పలువురు హోంగార్డు సిబ్బంది, ఆలయ సిబ్బంది, సురక్ష సిబ్బంది పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ పట్టణంలో రోడ్లు,భవనాలు (ఆర్ అండ్ బి), సినిమాటోగ్రఫీ



శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి కేక్ కట్ చేసి సెల్ ఫోన్ ద్వారా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, మార్కెట్ వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి,మాజీ సర్పంచులు తండ సత్తయ్య, గుర్రం లక్ష్మీ నర్సింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, మండల ఉపాధ్యక్షుడు పామునుగుళ్ల రవి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయ శ్రీ, పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ప్రధాన కార్యదర్శి కుర్మిళ్ల ప్రమీల, సహాయ కార్యదర్శి చింత సోమనర్సమ్మ, కారుపోతుల వెంకన్న గౌడ్, ఎండి ఆయాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండి సమీరుద్దీన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,తీగల నర్సింహ రెడ్డి, మెంట నగేష్, మెంట సురేష్, నిమ్మల శ్రీనివాస్, గడ్డం లక్ష్మయ్య,కస్తూరి వీరస్వామి, అర్ధ ప్రతాప్ రెడ్డి, జిట్టా నరేష్, బద్దం నాగార్జున్ రెడ్డి, పట్టూరి అంజయ్య, పోలినేని స్వామిరాయుడు, జంగ నాగయ్య, సూదగాని పాండు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం ముత్తిరెడ్డి



గూడెం గ్రామంలో పేదల పెన్నిధి తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఏకు సంతోష్ రెడ్డి, బొడిగె బిక్షపతి, ఓర్సు యాదగిరి, బచ్చే రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, కంచర్ల మధు, పన్నీరు నరసింహ, పంతుల శేఖర్, ఆడపు శ్రీరాములు పాల్గొన్నారు.

**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీటోగ్రాఫీ శాఖామాత్యులు



కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర కీలకమని అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్ శ్రీశైలం సొరంగం పనులు బీబీనగర్ ఏమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది. రాష్ట్రంలో అనేక రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి - భద్రాచలం వయా చత్తీస్గఢ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ శిగ నరేష్ గౌడ్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ పల్లెలరా యాదగిరి దాసరి మధు గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్ డాకురి ప్రకాష్ చిన్నగారి బలరాం జువ్వాడి శ్రీధర్ గౌడ్ రషీద్ షానూర్ బట్టు మహేందర్ లింగం సత్తి సాయి ప్రభాకర్ గంగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్



రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్‌లో శుక్రవారం స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం వెంకటేశం, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, బెల్లి సత్తయ్య, సాగర్ల గోవర్ధన్, గంట శ్రీనివాస్ రెడ్డి, జంపాల వెంకన్న బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల ప్రేమలత రాములు కుమారులు అక్షిత్, మోక్షిత్ నూతన పట్టు వస్త్రాలం కణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొనీ చిన్నారులను ఆశీర్వదించారు. చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, గొల్లపల్లి మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ శ్రీను నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్, ఇస్లావత్ పరమేష్ నాయక్, నక్కనమోని నాగరాజు, నర్సింహా, వెంకట్ రాములు, మల్లేష్, గొల్లపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గడియ గౌరారం గ్రామానికి చెందిన నడింపల్లి వేణు అనంతలక్ష్మి కుమార్తె, కుమారుడు తేజ, సాత్విక్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి చిరంజీవిలను ఆశీర్వదించారు.

# గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## - కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి

చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో ఉన్నటువంటి గృహాలలో కరెంటు కోసం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి శుక్రవారం కరెంటు స్తంభాలను నాటించి కరెంటు సరఫరా చేయించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు లింగ స్వామి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మురికి కాలువలు, సిసి రోడ్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.



# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం ఎస్.ఆర్.గార్డెన్‌లో హాలియా పట్టణం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పగిడోజి సైదాచారి సోదరీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దవురా మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, మాజీ కో -ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పెద్దవురా ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ రవి నాయక్, పిల్లి అభినయ్ యాదవ్, గార్లపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలోని ముఖ మండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎ.భాస్కరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 32,77,444.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**- బట్టు రామచంద్రయ్య**



భువనగిరి, మేజర్‌న్యూస్ : మావోయిస్టు నాయకులు కేశవరావుది ఎన్‌కౌంటర్‌తో పాటు ఈరోజు వరకు జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసుల పై హత్యా నేరము నమోదు చేయాలనీ, సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆపరేషన్ నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామచంద్రయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలి యాదయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎశాల అశోకు మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ అధ్యక్షులు, కాశపాక మహేష్ ప్రధాన కార్యదర్శి రాసాల నరసింహ్మ, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు మచ్చ ఉపేందర్ మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అనారోగ్యంతో ఉండగా ఒరిస్సా రాష్ట్రంలో పట్టుకొని చత్తీస్‌ఘడ్ దండకారణంలోని అంబుజమాడు అడవులలో హత్య చేసి ఎన్కౌంటర్ కట్టుకథలు అల్లుతున్నారన్నారు. కామ్రేడ్ కేశవరావు అలియస్ బసవరాజుది నిజమైన ఎన్‌కౌంటర్‌గా నమ్మించేందుకు అమాయకులైన మరో 24 మంది ఆదివాసులను హత్య చేసి భారీ ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తూ ప్రజలను నమ్మబల్కుతున్నారు. దేశంలోని పౌర సమాజమంతా ఒకవైపు మావోయిస్టులతో శాంతి చేర్చాలి జరపాలని డిమాండ్ చేస్తుంటే మరోపక్క సరిహద్దులోని ప్రజలను పర్యాటక ప్రజల ప్రాణాలను ఉగ్రవాదులకు బలిస్తూ సరిహద్దులోని సైన్యాన్ని మధ్య భారత దేశంలో మోహరించి ఆ ప్రాంతంలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టనీకి స్థానిక ఆదివాసి ప్రజలను అక్కడి నుండి తరిమి వేస్తున్నారు. స్థానిక ప్రజలు మేము ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్లే ప్రసక్తే లేదు మా జంగల్ మాభూమి మా ఊర్లో మా సర్కార్ అంటూ నినాదిస్తూ తిరుగుబాటు చేస్తున్నారు. ఆ తిరుగుబాటుకు మావోయిస్టు పార్టీ అండదండలు ఉన్నాయి కనుక మావోయిస్టు పార్టీని అంతం చేయాలని కలలుగన్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ముసుగులో అక్కడి ఆదివాసులను, మావోయిస్టు సైనికులను కూడా అత్యధిక ఆయుధాలతో ఆధునిక ఆయుధాలు డ్రోన్లు ఏరోప్లేన్లతో దాడులు చేస్తూ నరసంహారాన్ని కొనసాగిస్తూ ఆపరేషన్ కాగార్ పేరుతో మరింత ముందుకు దూసుకుపోతూ నిరంతరం మానవ హననాన్ని కొనసాగిస్తున్నది. బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నది ఇటువల మిడ్ కో అనేకమంది మావోయిస్టు నాయకులు అనారోగ్యంతో బాధపడుతుండగా నిరాయుదంగా పట్టుకొని హత్యలు చేసినట్లు ఇప్పుడు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఏ బసవరాజును కూడా హత్య చేసి ఎన్‌కౌంటర్ కట్టు కథలు అల్లడం భారత పాలకులకు పోలీసు వర్గాలకు కొత్తేమి కాదు. నాడు చారు మజందార్‌నీ హత్య చేసిన ఇందిరా గాంధీ కూడా నక్సలిజం అంతమయ్యిందని ప్రకటించుకుంది. పరిణామం ఏమైందో ఇప్పుడు మన కండ్ల ముందే ఉన్నది కనక కేశవరావు అమరత్వంతో ఉద్యమానికి తీరని నష్టం జరగవచ్చు కానీ ప్రజలు తిరిగి అదే పోరాటాన్ని నిలబెడతారని చరిత్ర మనకు రుజువు చేస్తుంది. కామ్రేడ్ కేశవరావు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్కౌంటర్లో పాల్గొన్న పోలీసుల పై అత్యా నేరం కింద విచారణ కొనసాగించి బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు చేపట్టి శిక్షించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఆపరేషన్ కాగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు కొనసాగించాలని భారత ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాం. మధ్య భారత దేశంలో శాంతి నెలకొల్పావలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీదనే ఉందని గుర్తు చేస్తున్నా. భారత రాజ్యాంగం మనుషుల చంపడానికి ఎక్కడ అవకాశం కల్పించలేదు. ఎవరైనా నేరం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని మన రాజ్యాంగ స్పష్టంగా నిర్దేశించింది అయినప్పటికీ భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పోతున్నటువంటి మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ అంతక విధానాలను బుద్ధి జీవులు మేధావులు విద్యార్థులు కవులు కళాకారుల మహిళలు ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ప్రతి ఒక్కరు ముక్తకంఠం ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సభ్యులు రాసాల బాలస్వామి, చిక్కుల కర్ణాకర్, నరాల బాలకృష్ణ, చొప్పరి సత్తయ్య పాల్గొన్నారు.

# గుట్ట పట్టణంలో కాంగ్రెస్ నాయకుల నిరసన ర్యాలీ దిష్టి బొమ్మలు దగ్ధం

యాదగిరిగుట్ట, మెజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రధాన రహదారి గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ గౌడ్ దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఏ పార్టీ రాజకీయ నాయకులు అయినా అనుచిత వ్యాఖ్యలు ఓ పద్ధతిగా చేస్తారు. అందుకు విరుద్ధంగా యాదగిరిగుట్ట మండలంలో బీఆర్ఎస్ నాయకుల మాట శైలి ఉంటుంది. ఈ పద్ధతిని అనుసరిస్తే రాష్ట్రంలో రాజకీయ నాయకులకు పుట్టగతులు లేకుండా పోతాయి. అంతే కాకుండా తన స్థాయిని మించి మాట్లాడే అర్హత ఉందో లేదో ఆలోచించి మాట్లాడాలని అన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకు రాల్లు... కర్రే వెంకటయ్య గడ్డమీద రవీందర్ గౌడ్‌లు మీరు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అక్రమంగా సంపాదించిన డబ్బులు ఆస్తి సంపాదించి ప్రజల్లో మనుగడ విలువలు పదవులు కోల్పోయి ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజాపాలన చేస్తున్న నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చెస్తే ఊరుకునేది లేదు మీ ఇండ్లు ముట్టడించి మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుడు మంగ సత్యనారాయణ మాట్లాడుతూ కర్రే వెంకటయ్య ఒకప్పుడు బీర్ల ఐలయ్య వారి ఇంట్లో పనిచేసిన సంగతి మర్చిపోకూడదని హితువు పలికి గుర్తు చేశాడు. ఒకే కుల సమాజానికి చెందిన వారిమి మనము మనలో మనం ద్వేషించుకుంటూ పోతూ రెడ్డిల పక్కన ఉండి బీసీ నాయకులపై అనుంచిత వాక్యాలు చేస్తే మీకు తగిన బుద్ధి చెబుతాం అంతే కాదు నువ్వు గతంలో గ్రామంలో బావి మోటార్లు, వైర్లు ఆడవారి మెడలో గొలుసులు ఏత్తుకుపోతే గ్రామస్థులు నిన్ను పట్టుకుని కొట్టిన సందర్భాలు మేము ఎప్పుడూ బయట అనలేదు. నువ్వు ఇలా విద్వేషపూరిత వ్యాక్యాలు చేస్తే మేము కూడా నీ గత చరిత్ర బయటపెట్టడం జరుగుతుందని ఘాటు వాక్యాలు చేసిన మంగ సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో బందారపు బిక్షపతి, వాణి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సుధా హేమేందర్ గౌడ్, భరత్, రాజు, గుండు నరసింహ, వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

